క్లుప్తంగా

ఎంపీడీఓకు సన్మానం

మరికల్: మండల ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన కొండన్నను శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు.. పట్టణ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు హరీష్, గోపాల్, చెన్నయ్య, రాజు, కాటేప్ప, మల్లేష్ పాల్గొన్నారు.

స్వామివారికి వెండిపాదుకల సమర్పణ



ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలోని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా హైదరాబాద్ నివాసి, భక్తుడు చిన్నికుమార్ కిలో వెండితో తయారు చేసిన పాదాలను ఆలయ కమిటీ వారికి అందించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్ని శేఖర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి



మరికల్: మండలంలోని పస్పుల శివారులోని నక్కలవాగుపై వంతెన నిర్మించాలని బీసీ ఐక్య వైదిక జిల్లా అధ్యక్షుడు లింగంగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రవికుమార్ అన్నారు. గతంలో తాత్కాలికంగా నక్కల వాగుపై పైపులు ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి కొట్టుకోపోయిందన్నారు. రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేదారి లేక అవస్థలు పడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పాలకులు స్పందించి వంతెన నిర్మించాలని కోరారు. రాజు, గోవింద్, వెంకట్రాములుగౌడ్ పాల్గొన్నారు.

సొంత డబ్బులతో కాల్వ పనులు

మండలంలోని కన్మనూర్‌లో కొత్త కాలనీలో నిలిచిన వర్షపునీరు వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన సురేందర్‌గౌడ్ శుక్రవారం సొంత ఖర్చులతో కాల్వపనులు చేయించారు. అనంతరం ఆయనను గ్రామస్తులు అభినందించారు.

నిత్యావసర సరుకులపంపిణీ



మక్తల్: ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇళ్లు కూలిపోయిన బాధితులకు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాజుల ఆశిరెడ్డి నిత్యవసర సరుకులను అందజేశారు. శుక్రవారం పట్టణంలోని కేశవనగర్ వీధిలో ఇళ్లు కూలిపోయిన బాధితకుటుంబాలను పరామర్శించి, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిన్నహన్మంతు, కౌన్సిలర్ రాములు, అన్వర్, పసుల విష్ణువర్ధన్‌రెడ్డి, జయనంద్, మొగులప్ప, సంతోష్, మన్నన్, బాష, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడులు ఆపాలి

నారాయణపేట రూరల్: బంగ్లాదేశ్ లో హిందూ టీచర్లపై దాడులు చేసి, వారిని బలవంతంగా ఉద్యోగాలకు రాజీనామా చేయిస్తుండటం సరికాదని హిందీ ఉపన్యాసకుడు హెచ్ నరసింహ విమర్శించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందూ టీచర్లపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొవలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు సురేందర్ గౌడ్, రాధకిషన్, శివ తదితరులు విజ్ఞప్తి చేశారు.

విద్యుదాఘాతంతో గేదెమృతి

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుదాఘాతంతో గేదె శుక్రవారం మృత్యువాత పడింది. గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసుకు చెందిన గేదె మేతకోసం వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్లు తగిలి షాక్‌తో మృత్యువాత పడింది. సుమారు 45వేల రూపాయల నష్టం వాటిల్లిందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటుచేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

లంపీ వైరస్‌తో లేగదూడ మృతి

మరికల్: లంపి వైరస్ సోకి లేగదూడ మృతి చెందింది. మరికల్‌లోని బాల్‌రెడ్డికి చెందిన లేగదూడ కొన్నిరోజుల నుంచి లంఫి వైరస్‌తో బాధపడుతుండటంతో పశువైద్య సిబ్బందికి చూపించిన ఫలితం లేకపోయిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైరస్‌కు సంబంధించిన మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలో శుక్రవారం దశదినకర్మలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ ప్రమీలమ్మ బావ భగవంతురెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రమీలమ్మ, మురళీధర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, సునీల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహులు, మల్లేష్‌గౌడ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో విగ్రహాలను వాహనాలపై ఎక్కిస్తున్న నిర్వాహకులు



పేటలో మండపాలను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

వేడుకలకు ముస్తాబు

- ఉత్సవాలకు సన్నద్ధం
- జోరుగా విగ్రహాల కొనుగోళ్లు
- మండపాల ఏర్పాటులో నిర్వాహకులు

మక్తల్: పట్టణంలోని వినాయక చవితి ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. శనివారం నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నాలుగు రోజులుగా వివిధ విగ్రహ దుకాణాలు భక్తుల కోలాహలంతో కిక్కిరిసి పోయాయి. వివిధ రకాలైన మూర్తులు అందుబాటులో ఉండటంతో వారి అభిరుచికి నచ్చినట్లు కొనుగోలు చేస్తున్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేవిధంగా రూపొందించిన కళాకృతులు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. మక్తల్‌లోని భారీ విగ్రహాలను పల్లెలకు ఆటోలు, ఇతర వాహనాల్లో తరలించారు. విద్యుత్ కనెక్షన్ కొరకు ట్రాన్స్‌కో అధికారులు అనుమతి తీసుకోవాలని కోరుతుండగా, మండప నిర్వహణకు స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.



మక్తల్‌లో క్రేన్ సాయంతో విగ్రహాలను ఎక్కిస్తున్న నిర్వాహకులు

మట్టి వినాయకుల పంపిణీ

నారాయణపేట రూరల్ : పట్టణంలోని శ్రీ సంత్ మఠం మూల మందిరం లో శుక్రవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. శక్తిపీఠం వ్యవస్థాపకులు శాంతానంద్ పురోహిత్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు 200 మట్టి వినాయకులనుఅందించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



మక్తల్‌లో..



పేటలో వినాయకులను అందిస్తున్న శక్తిపీఠం వ్యవస్థాపకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి

నారాయణపేట రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేద్దామని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులు ఏకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేశారు. అనంతరం చక్కటి ప్రతిమలను ఎంపికచేసి విద్యార్థులకు బహుమతులను అందించారు. అదేవిధంగా బాల గంగాధర్ తిలక్ వినాయక ఉత్సవాల ప్రారంభ అవశ్యకతను తెలియజేస్తూ వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, సౌజన్య, నమ్రత, అఖిల, అనిత, ఉదయ్ పాల్గొన్నారు.



ఎకో ఫ్రెండ్లీ గణనాథుల ప్రతిమలతో చిన్నారులు

10న సామాజిక తనిఖీ ప్రజా వేదిక

దామరగిద్ద: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023 ఏప్రిల్ నుంచి 31 మార్చి 2024 వరకు చేపట్టిన పనులపై 14విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఈ నెల 10న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

కరపత్రం విడుదల

మద్దూరు: ఈ నెల 30న జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు కరపత్రాన్ని శుక్రవారం తహసీల్దార్ మహేష్‌గౌడ్ విడుదల చేశారు. ఈ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ సదస్సును జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు వెంకటప్ప, మురళి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

కోస్గి: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా దూరవిద్యా విధానంలో 10వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని గుండుమాల్ వికాస్ పాఠశాల అధ్యయన కేంద్రం కో -ఆర్డినేటర్ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు అడ్మిషన్లు పొందేందుకు గడువుగా నిర్ణయించారని, ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7995196640 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

విజయోత్సవ సభ కరపత్రం విడుదల

నర్వ: ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ టీఎమ్మార్పీఎస్ చేపట్టే విజయోత్సవ సభను విజయవంతం చేద్దామని రాష్ట్ర గౌరవ సలహాదారు కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో విజయోత్సవ సభపోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి సామాజిక న్యాయం జరిగిందన్నారు. ఈ నెల 21న, ఉదయం 11: 30 గంటలకు మరికల్‌ని సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్‌లో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరసనోళ్ల బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి బాల్‌రాజు, రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి, నాయకులు బాలకృష్ణ, చంద్రకాంత్, ఆంజనేయులు, కురుమూర్తి, శ్రీనివాసులు, ఆడ్వకేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల సబ్ జూనియర్స్ బాలికలకు రోడ్డు స్పీడ్ రెండు కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కె. శృతి, ఎం. లావణ్య ప్రథమ, ద్వితీయస్థానం పొంది రాష్ట్రస్థాయిలో ఇండియా సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్స్ మధుసూదన్ తెలిపారు. రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోయేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో శుక్రవారం ఈ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈ నెల 14 నుంచి 15వరకు నిజామాబాద్‌లో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. సైక్లింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వరి, మధుసూదన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కృష్ణా: మండంలలోని మేరీ మెమోరియల్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి గోపాలం తెలిపారు. అనంతరం విద్యార్థులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జకారియ, వెంకటేష్, జగ్గారెడ్డి, పీఈటీ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కృష్ణాలో విద్యార్థులను సన్మానిస్తున్న గోపాలం

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

దామరగిద్ద: మండలంలోని కాన్‌కుర్తి జీపీఎస్ పాఠశాలలో తొమ్మిది సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, పావనికి పాఠశాల హెచ్ఎం శేర్ కృష్ణారెడ్డి, కాంప్లెక్స్ జీహెచ్ఎం అన్నపూర్ణ సమక్షంలో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, కవిత, గౌతమి, మౌనిక, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య మహేంద్రమ్మ, జ్ఞానేశ్వర్, నారాయణమ్మ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కోటకొండలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు



జాజాపూర్‌లో..



మద్దూర్‌లో



మక్తల్‌లో..

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న సునీత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై ంది. ఈ మేరకు హైదరాబాద్ లో అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా మండలంలోని జాజాపూర్ జెడ్పీస్కూల్లో హిందీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న మంగళ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ఈ మేరకు ఆమెను పాఠశాల జీహెచ్ఎం భారతి, డీఎస్ఓ భానుప్రకాష్, విద్యార్థులు పాఠశాల ఆవరణలో శాలువాతో సత్కరించి అభినందించారు. అలాగే గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి స్థానిక సాయి మందిరంలో సత్యసాయి బాబా సేవాసమితి సభ్యులు ఉపాధ్యాయులను సన్మానించారు. మల్లికార్జున్, గోపీనాథ్ రావు, చిట్టెం మాధవరెడ్డి, శివరాజ్, మాధవి పాల్గొన్నారు.

మద్దూరు: పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం కొత్తపల్లి మండలంలోని నిడ్జింత ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ మేరకు.. సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి మట్లాడుతూ.. ఉపాధ్యాయవృత్తిలో ప్రతిభ కనబరిచిన మీరు అందరికి ఆదర్శప్రాయులుగా ఉండాలని సూచించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో లాజర్, ఆంజనేయరెడ్డి, అహ్మద్ అలీ, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మి, సుగుణలను సన్మానించారు. పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, సంఘం నాయకులు శ్రీనివాస్, పల్లె వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, విజయరెడ్డి, దేవేంద్రప్పపాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని లింగంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న శ్రీకుమార్ వీభూషణ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికకావడంపై శుక్రవారం గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయుడిని శాలువాతో సన్మానం చేశారు. అనంతరం పలువురు అభినందించారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కోస్గి: ప్రజలు శాంతియుతంగా తమ పండుగను నిర్వహించుకోవాలని సీఐ దస్రూ నాయక్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణాలు, అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసే మంటపాల వివరాలను ఆన్‌లైన్‌లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక పోర్టల్‌లో నమోదుచేసి సంబంధిత వివరాలు పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మకుండా ఏదైన విషయం తెలిస్తే నేరుగా 100కు గాని, పోలీస్‌స్టేషన్‌కు గాని ఫోన్ చేయాలన్నారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మెలగాలని కోరారు.

మాగనూర్: కులమతాలకు అతీతంగా శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని ఎస్ఐ పి.అశోక్‌బాబు అన్నారు. మండలంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే వినాయక మండపాలకోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ శ్రీశైలం, ఏఎస్ఐ మన్నన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడతున్న ఎస్ఐ పి.అశోక్ బాబు

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మద్దూరు: మండలంలోని చింతల్‌దిన్నెలో యాదవ కులానికి చెందిన ఆర్మీ జవాను శ్రీనివాస్‌పై ఆ గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు దాడిచేశారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు శెట్టి వంశీమోహన్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షుడ శ్రీనివాస్‌లు గ్రామానికి సందర్శించి దాడి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వీరి కుటుంబంపై దాడి చేసినా వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ కార్యాలయాధికారులకు వినతిపత్రం అందజేశారు. అలాగే ఎంపీడీఓ నర్సింహారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కర్, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పార్ట్ టైం టీచర్ల తొలగింపు సరికాదు

మక్తల్: గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను తొలగించడం సరికాదని పలువురు పార్ట్ టైం టీచర్లు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్న తమను తొలగించడం బాధాకరమని తదితరులు అన్నారు. వెంటనే తమను విధుల్లోకి తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, భవాని, ఆంజనేయులు, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి ఇస్తున్న టీచర్లు

వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడిగా డాక్టర్ రాంబాబు

నారాయణపేట రూరల్: వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడిగా డాక్టర్ రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని లింగయ్య ఆలయంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈనెల 7న వినాయకుల ప్రతిష్ఠాపన చేసి, 16న అనంత చతుర్ధశి గడియల్లో గణనాథులను శోభాయాత్రకు తరలించాలని, రాత్రి పది గంటల నుంచి మరునాడు సాయంత్రం ఐదు గంటలలోపు నిమజ్జనం పూర్తిచేయాలని కోరారు.

వర్షానికి కూలిన ఇల్లు

మరికల్: మండలంలోని పెద్దచింతకుంటలో రాత్రి కురిసిన భారీ వర్షానికి ఓ మట్టి ఇల్లు కూలింది. పెద్దచింతకుంటకు చెందిన జీపు డ్రైవర్ రామచంద్రయ్య గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం ముగించుకొని ఇంట్లో నిండ్రించారు. అర్ధరాత్రి సమయంలో భారీ వర్షం రావడంతో ఇళ్ల బయట ఓ పక్క కూలిపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మాగనూర్: ప్రజలు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ నాగజ్యోతి అన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం మండలంలోని ఆమె వైద్యసిబ్బందితో కలిసి పలు కాలనీలల్లో పర్యటించి పారిశుధ్య నివారణ చర్యలను పరిశీలించారు. పలు గ్రామాల్లో అపరిశుభ్రంగా లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, సంప్‌లు, నీటి ట్యాంకులల్లో నిల్వ నీటిని వారానికి ఒక్కసారి పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని, బ్లీచింగ్ ఫౌడర్‌ను పిచికారి చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటేష్‌గౌడ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

బెంచీల బహూకరణ

నారాయణపేట రూరల్ : పట్టణంలోని ఏయిడేడ్ వైదిక పాఠశాలలో 1993–94 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఇటీవల గెట్ టుగెదర్ ప్రోగ్రాం నిర్వహించుకున్నారు. ఈ మేరకు.. పాఠశాలకు ఏదో ఒక సాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఆ బ్యాచ్ విద్యార్థులు తల కొంత డబ్బును పోగుచేసి సుమారు రూ. 50వేల విలువ గల డెస్క్ బెంచీలను శుక్రవారం పాఠశాలకు అందించారు. అనంతరం విద్యార్థులను సమావేశపరిచి ఉపన్యసించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యోగేంద్ర, వెంకటేష్, నారాయణ, బాలగోపాల్, రవీందర్, రాంసింగ్, రాధిక, శోభ పాల్గొన్నారు.



బెంచీలను అందించిన పూర్వ విద్యార్థులు

విద్యార్థులు నైపుణ్యతను పెంచుకోవాలి

కోస్గి: ఇంజనీరింగ్ చదువుకుంటున్న విద్యార్థులు అదనపు పాఠ్య కార్యక్రమాలు, సాంఘిక బాధ్యత పాఠ్యంశాలపై శ్రద్ధచూపుతూ నైపుణ్యతను పెంచుకోవాలని ఎన్ఐటీటీటీఆర్ చెన్నై ప్రొఫెసర్ ఉమా శంకర్ సాహూ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో వృత్తి నైపుణ్యాల పెంపుదల, ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులు నిరంతర పాఠ్య పుస్తకాలతోపాటు నైపుణ్యతను పెంచుకునేందుకు అదనపు పాఠ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. వృతిపరమైన సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ సార్వత్రిక మానవ విలువలు, సాంఘిక బాధ్యతను పెంపొందించుకుంటూ అందివచ్చే పారిశ్రామిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవగాహనలో పలువురు ప్రొఫెసర్లు పాల్గొని ఇంజనీరింగ్ విద్యలో ఉన్న అవకాశాలు, సాంకేతిక అంశాలను సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, టాస్క్ సీఓ శ్రీకాంత్ సింహాతోపాటు కళాశాల హెచ్ఓడీలు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్

తంగిడిలో నీటి సమస్య

కృష్ణా: మండలంలోని తంగిడిలో వారంరోజులుగా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ.. ఈ విషయంపై ఎంపీడీఓ జానయ్యకు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి సమస్యను తాగునీటి సమస్యను పరిష్కారిస్తామన్నారు.